తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
12 డిసెంబర్ 2025




# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## బొంరాస్ పేట 35 గ్రామాలు,దుద్యాల 20 గ్రామాలకు కొత్త సర్పంచులు వచ్చారు

- బొంరాస్ పేట కాంగ్రెస్ 29, బీఆర్ఎస్ 5,ఇండిపెండెంట్ 1
- దుద్యాల కాంగ్రెస్ 15,బిఆర్ఎస్ 4,ఇండిపెండెంట్ 1

**బొంరాస్ పేట,దుద్యాల,డిసెంబర్ 12 (జనం సాక్షి):** బొంరాస్ పేట మండలంలోని 35 గ్రామపంచాయతీలకు, దుద్యాల మండలంలోని 20 గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచులు వచ్చారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దాదాపు రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు రాకపోవడంతో సమస్యల వలయంలో ఉన్న గ్రామాలకు కొత్త సర్పంచులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.బొంరాస్ పేట గ్రామపంచాయతీ కౌంటింగ్ ముగిసి ఫలితం వచ్చేసరికి అర్ధరాత్రి దాటిపోయింది. బొంరాస్ పేట మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా అత్యధికంగా 29 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ ఐదు గ్రామపంచాయతీలను కైవసం చేసుకోగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు.దుద్యాల మండలంలో 20 గ్రామపంచాయతీలకుగాను అత్యధికంగా 15 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా 4 గ్రామపంచాయతీలను ➤లోపలి పేజీలో





## దుద్యాల్ మండలంలో నూతన సర్పంచులు వీళ్ళే..

దుద్యాల్ – సంగీత (బిఆర్ఎస్),లగచర్ల – వెంకట్ రాములు గౌడ్ (కాంగ్రెస్),అలికాన్ పల్లి – మేకల కథలయ్య (కాంగ్రెస్),హకీంపేట్ – రవీంద్ర నర్సింహా రెడ్డి (కాంగ్రెస్),ఈర్లపల్లి – పిట్ల మొగులప్ప (కాంగ్రెస్), హంసంపల్లి – జెల్ల పుష్పమ్మ (కాంగ్రెస్), నాజ్ ఖాన్ పల్లి – కే. సుజాత (బిఆర్ఎస్),కుదురు మల్ల – రాంపురం లాలప్ప (కాంగ్రెస్), ఆలేడ్ – అన్నపూర్ణ గౌడ్ (కాంగ్రెస్), చిల్ముల్ మైల్వర్ – చింతకుంట బాలప్ప (కాంగ్రెస్,పోలేపల్లి – జింకల చంద్రయ్య (కాంగ్రెస్),వాల్యా నాయక్ తండా – మూడవత్ దేవిబాయి (కాంగ్రెస్),రోటి బండ తండా – రుకమ్మ (బిఆర్ఎస్),సంత్రకుంటా తండా – మాణిక్య నాయక్ (కాంగ్రెస్ ),ఎక్కచెరువు తండా – హన్మ్య నాయక్ (కాంగ్రెస్),సత్తర్ కుంట తండా – మూడవత్ పూజ (బి ఆర్ఎస్ ),సాగరం తండా – నరేష్ రాథోడ్ (కాంగ్రెస్ ఏకగ్రీవం),సంగాయిపల్లి – వెంకట్ రెడ్డి (కాంగ్రెస్ ఏకగ్రీవం)చెట్టుపల్లి తండా – మూడవత్ గోపాల్ (ఇండిపెండెంట్), గౌరారం – కిష్టిబాయి (రెబల్) గెలుపొందారు.



## కూకట్‌పల్లి ట్రాఫిక్ విభాగానికి కొత్త ఊపిరి.. జి. తిమ్మప్ప బాధ్యతలు స్వీకరణ

**కూకట్ పల్లి, డిసెంబర్ 12(జనంసాక్షి):** కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు కొత్త ఇన్స్పెక్టర్‌గా జి. తిమ్మప్ప సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్ డిఐగా పనిచేస్తున్న తిమ్మప్ప నియమితులయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ కూకట్‌పల్లి మాదిరి ట్రాఫిక్ ప్రెషర్ ఉన్న ప్రాంతంలో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తా. ఎక్కడైనా గందరగోళం, నియమాల ఉల్లంఘన జరగనివ్వం. ప్రజల భద్రత, రహదారి శుభ్రత%–%సాఫీ ట్రాఫిక్ మా ప్రధాన లక్ష్యం. అవసరమైతే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తాం అని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని కొనియాడారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- గ్రామంలో ప్రతి ఇంటిలో ఆడపిల్ల పెళ్లికి 5000. రూ, అందిస్తాం
- ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఇల్లు విడిచి వెళ్లి పోతాం
- నారే గూడెం సర్పంచి అభ్యర్థి బేగరి నిర్మల కిష్టయ్య

**నవాబుపేట్ డిసెంబర్ 12( జనం సాక్షి) :** గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అంటూ నవాబుపేట మండల పరిధిలోని నారే గూడా గ్రామంలోని లేడీ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బేగారి నిర్మల కిష్టయ్య శుక్రవారం పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య, సీసీ కెమెరాలు, గ్రామంలో ఎవరైనా చనిపోయిన వారి కుటుంబానికి 5000 రూపాయలు, గ్రామంలో ప్రతి ఆడపిల్ల పెళ్ళికి పుష్టిమిట్టలు తప్పకుండా ఆర్థిక సాయం అందిస్తానని అన్నారు. గ్రామంలో గత పది సంవత్సరాలు నుండి ఉన్న సర్పంచి చేయవలసిన పనులన్నీ నేను పూర్తి చేస్తానని ఆమె అన్నారు. ఒకవేళ ఆ పనులు చేయని యెడల నారెగుడా గ్రామాన్ని విడిచిపెట్టి వెలుతానని అభ్యర్థి నిర్మల అన్నారు. గ్రామంలోని విద్యార్థుల అందరికీ పాఠశాలలో



ఉన్న సమస్యలు పూర్తిగా ధనవంతు కృషి చేస్తానని నిర్మలఅన్నారు. మెని పోస్ట్ లో ఇచ్చిన ఆదేశాల మేరకు పని పూర్తి చేయడానికి లేడీ పర్సు గుర్తు ఓటేసి గెలిపించి సర్పంచి గా అవకాశం ఇస్తారని కోరుకుంటున్నాను.



## ఎమ్మెల్యేను కలిసిన భోధునంపల్లి సర్పంచ్ నాగేశ్వర్

**కేశంపేట, డిసెంబర్ 12 (జనం సాక్షి) :** మండల పరిధిలోని బోధునంపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఎదిదే నాగేశ్వర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను నాగేశ్వ ర్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పుష్ప గుచ్చాన్ని ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే శంకర్ నాగేశ్వర్ ను అభినందించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు.



# అభివృద్ధి చేసే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకోండి

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్యలు
- ముగిసిన ఎన్నికల ప్రచార జోరులు

**మొయినాబాద్ డిసెంబర్ 12 (జనంసాక్షి):** అభివృద్ధి లక్ష్యంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలయాళంలో అన్నారు శు క్రవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో ఎన్నికల ప్రచారం ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసే అభ్యర్థులు సర్పంచ్ గా గెల్పొందితే గ్రామాభివృద్ధి తో పాటు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొన్నారు బాకారంలో శ్రీనివాస్ యాదవ్ అభివృద్ధి చేసేందుకు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని అన్నారు ప్రభుత్వపరంగా అభివృద్ధి చేసేందుకు మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ ఎన్నికల్లో గెలిపించి గ్రామ ఆదర్శ గ్రామ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని ఓటర్లకు నాయకులకు కోరారు.

**ముగిసిన ఎన్నికల ప్రచారం...**

మొయినాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం శుక్రవారంతో ముగిసింది దీంతో గ్రామాలలో ఎన్నికల ప్రచారం సందడి నువ్వా నేనా అన్నట్టుగా అభ్యర్థులు తోటిపడి ప్రచారంతోపాటు ర్యాలీలు నిర్వహించారు ఏ గ్రామంలో చూసిన ప్రచార ఓరు జోరు కనిపించింది ఇద్దరు ఉన్నచోట ప్రచారం కోరేత్తింది శు క్రవారంతో ఎన్నికల ప్రచారం తెరపడింది.

# కానాజిగూడ డివిజన్‌ను 'సుభాష్‌నగర్'గా మార్చాలి

## జీహెచ్ఎంసీకి స్థానికుల వినతి



**అల్వాల్, డిసెంబర్ 12 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ పునర్విభజనలో ఏర్పడిన కానాజిగూడ డివిజన్‌ను 'సుభాష్‌నగర్ డివిజన్'గా మార్చాలని స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులకు శు క్రవారం వినతిపత్రం అందజేశారు. 150 డివిజన్‌లను 300కు విస్తరించే క్రమంలో పాత 135వ అల్వాల్ డివిజన్‌ను వెంకటాపురం, భూదేవి నగర్, కానాజిగూడగా విభజించినప్పటికీ, కొత్త డివిజన్‌కు కానాజిగూడ అనే పేరు పెట్టడంతో నివాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "దశాబ్దాలుగా మేమంతా సుభాష్‌నగర్ పేరునే ఉపయోగిస్తున్నాం.. డివిజన్‌కు కూడా అదే పేరు పెట్టాలి" అని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సంతకాలు సేకరించిన నేతలు, కాలనీవాసులు అల్వాల్ జోన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించగా, సుభాష్‌నగర్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణగౌడ్, బి.ఎన్. రమేష్, శివకుమార్, శ్యాంసుందర్, దేవేందర్, కేబుల్ శేఖర్, ఎం.కే. నరేష్, నరేందర్ రెడ్డి, యాదగిరి, సంజీవరావు, వీనస్ మేరీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా కొండా వెంకట రంగా రెడ్డి జయంతి




**చేవెళ్ల, డిసెంబరు 12 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు కొండా వెంకట రంగా రెడ్డి అని చేవెళ్ల బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొండా రంగా రెడ్డి జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండా రామ్ దేవ్ రెడ్డి, డా.మీరా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొండా వెంకట్ రంగా రెడ్డి తెలంగాణ కోసం చేసిన పోరాటం, విద్యా రంగానికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కొండా వెంకట రంగా రెడ్డి నిబద్ధత, ధైర్యం, ప్రజలపట్ల ప్రేమ ఇవన్ని ఈ తరం నాయకులకు ఆదర్శం కావాలని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఆయన స్ఫూర్తిని అనుసరించి సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, మాణిక్య రెడ్డి, దయాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, చీర శ్రీనివాస్, పాగా వెంకటేష్, సత్యనారాయణ, కృష్ణ, మోహన్, కృష్ణారెడ్డి, రవి చందు, రవి, శ్రీనివాస్ రెడ్డి, గన్ని, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, బాలరాజ్, జయసింహ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మదనపల్లి కొత్త తండాలో ఒక్క ఓటుతో సర్పంచ్‌గా గెలుపు



**రాజేంద్రనగర్,డిసెంబర్12(జనంసాక్షి) :** జీవితంలో అనుకున్న లక్ష్యాలలో ఏ ఒక్కరిని నిర్లక్ష్యం చేయకూడదు అంటూ జీవిత పాఠం నేర్పింది. కేవలం ఒక్క ఓటుతోనే ఒక అభ్యర్థికి విజయం మరో అభ్యర్థికి దుఃఖం చేసింది.కాంగ్రెస్ అభ్యర్థి పాత్ల వత్ బుజ్జి తన ప్రత్యర్థైన మాజీ సర్పంచ్ కుర్ర దేవా భార్యపై కేవలం ఒక్క ఓటు తేడాతోనే సర్పంచ్ గావిజయం సొంతం చేసుకున్నారు. చివరి వరకు పోటాపోటీగా జరిగిన వీరి ఓట్ల లెక్కింపులో ఒక్క ఓటు తేడా రావడంతో ప్రత్యర్థి మహిళ పై 3 సార్లు ఓటు లెక్కించిన చివరకు విజయం దక్కలేదు. మరోవైపు ఒక్క ఓటు తో విజయం సాధించిన పాత్లవత్ బుజ్జి గోపాల్ లు ఎన్నికల అధికారులు సర్పంచ్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ ఈ విజయంతో గ్రామ ప్రజలు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# కౌకూర్ కుర్రాళ్లు బ్యాడ్మింటన్ సబ్-జూనియర్ నేషనల్‌కు ఎంపిక



**అల్వాల్, డిసెంబర్ 12 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ పరిధి లోని కౌకూర్ గ్రామానికి చెందిన రామ్ చరణ్ తేజ ఆకుల, శౌర్య ప్రతాప్ సింగ్ చిన్న వయసులోనే దేశస్థాయి ప్రతిభను ప్రదర్శిస్తూ, యోనెక్స్-సన్‌రైజ్ 37వ సబ్-జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అండర్ 13 బాయ్స్ డబుల్స్ విభాగానికి ఎంపికయ్యారు. ఈ పోటీ డిసెంబర్ 13 నుండి 16 వరకు బీహార్‌లోని భాగల్పూర్‌లో జరుగనుంది. అలాగే, ఈ ఇద్దరు ఆటగాళు డిసెంబర్ 17 నుండి 22 వరకు సాగర్, మధ్యప్రదేశ్‌లో నిర్వహించబడనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్స్‌లో కూడా తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆటగాళ్లకు గరుడ కోచింగ్ మేనేజ్‌మెంట్ అభినందనలు తెలిపారు. బీహార్ నేషనల్స్‌లో నరేంద్ర రాజు తెలంగాణ జట్టుకు కోచ్‌గా ఉంటారని తెలిపారు.

# మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.



**తాండూరు డిసెంబర్ 12(జనంసాక్షి) :** మృతుని కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మనోధైర్యం కల్పించారు. శుక్రవారం తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో విజయ్ కుమార్ దొర మృతి చెందారు. స్థానిక నేచల ద్వారా విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మృతుని కుటుంబానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మనోధైర్యం కల్పిస్తూ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.విజయ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. పైలెట్ వెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఏర్పుమళ్ళ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయడంక

## సర్పంచ్‌గా కోడిముక్కు బందేయ్య,ఉప సర్పంచ్ గా కోట్ల తిరుపతయ్య



బొంరాస్ పేట, డిసెంబర్ 12 (జనం సాక్షి):గ్రామపంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా జరిగి ప్రశాంతంగా ముగిశాయి.ఏర్పుమళ్ళ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంక మోగించింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడిముక్కు బందెయ్య,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎడ్లకాడి వెంకటయ్యపై 123 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.మొత్తం 10 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 7 వార్డు స్థానాలను, బిఆర్ఎస్ పార్టీ 3 వార్డు స్థానాలను కైవసం చేసుకున్నాయి.వార్డు సభ్యులుగా చాకలి సువర్ణ,సందారం లక్ష్మి,గంజిపల్లి వెంకటయ్య,కోట్ల తిరుపతయ్య,బండమీది ఈశ్వరయ్య, ఈడిగి శ్రీనివాస్, పూజారి నర్సింలు(ఏకగ్రీవం) కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించగా,బోర్ర ఆశమ్మ,గంజిపల్లి సునీత, బుడగజంగం దేవమ్మ బీఆర్ఎస్ నుండి గెలుపొందారు. వార్డు సభ్యులు అందరూ 5వ వార్డ్ సభ్యుడు కోట్ల తిరుపతయ్య ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు.

# నూతన సర్పంచ్‌లతో కాంగ్రెస్‌లో నయా జోష్

- తాండూర్ పల్లెల్లో బుయ్యని క్రేజ్
- తాండూర్‌లో వందకు పైగా స్థానల్లో కాంగ్రెస్ గెలుపు



**తాండూరు డిసెంబర్ 12(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ లతో కాంగ్రెస్ నేతలలో నయా జోష్ నేలకొంది.శుక్రవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఎమ్మెల్యేను కలుస్తూ ధన్యవాదములు తెలిపారు. నూతన సర్పంచ్ లు.సన్మానలు,శుభాకాంక్షలు, అభినందనలతో పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సందడిగా మారింది.తాండూరు మండలం ఓగిపూర్ సర్పంచ్ మ్యాతరి నారాయణ, ఉప సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హర్ష వర్ధన్ రెడ్డి, గ్రామ నాయకులు ఉన్నారు.తాండూరు మండలం అల్లాపూర్ (ఎస్) గ్రామ సర్పంచ్ వడ్డే చెన్నప్ప, గుంత భాస్పల్లి సర్పంచ్ ఈడిగి సరిత, ఉప సర్పంచ్ గౌస్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో కలిశారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.పేరి రాజేందర్ రెడ్డి నాయకత్వంలో యలాల్ నూతన సర్పంచ్ సిహెచ్ శివయ్యా,వార్డ్ సభ్యులు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కలిసి ధన్యవాదములు తెలపడం జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్,వార్డ్ సభ్యులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. సన్మానించి, గ్రామ అభివృద్ధిపై



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### చేవెళ్ల కాంసెన్సీ ఇన్చార్జి భీమ్ భరత్

**నవాబుపేట్,డిసెంబర్ 12 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేడు నవాబ్ పెట్ మండలం యావపూర్ , ఎత్బార్పల్లి , మమ్మదాన్ పల్లి , నవాబ్ పెట్ మండల కేంద్రం, ఎల్లకొండ గ్రామలలో విస్తృతంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో పర్యటించి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు యావపూర్ గ్రామం నుండి మంగలి శివ నీల లక్ష్మణ్ ఉంగరం గుర్తు ఎత్రాజ్పల్లి మీనేపల్లి శివ ప్రసాద్ వారి కత్తెర గుర్తుపై తిమ్మారెడ్డిపల్లి ఎన్కేపల్లి మల్లేష్ వారి ఉంగరం గుర్తు పై నవాబు పేట్ గాజులగూడెం నరసింహ రెడ్డి వారి ఉంగరం గుర్తు పై ఎల్లకొండ కావాలి కొండయ్య యాదవ్ వారి ఉంగరం గుర్తు పై ఓటు వేసి, గెలిపించాలని కోరిన భీమ్ భరత్ ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గ్రామాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, సకాలంలో వారికి బిల్లులు వారి అకౌంట్ లలో పడుతున్నాయని, ఏప్రిల్ లో రెండో విడత ఇండ్లకు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.



పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, తద్వారా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయన్నారు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు.అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 500 కే సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ చేశామని, దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్నబియ్యాన్ని ఇస్తున్నామని తెలిపారు.

నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆశీర్వదించాలని, గ్రామాల అభివృద్ధి అభివృద్ధిలో మీరు సైతం భాగస్వాములై, కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి, గెలిపించాలని గ్రామస్తులను కోరిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ వీరితో పాటుగా పాల్గొన్న నవాబు పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , ఏ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , మండల నాయకులు గ్రామ నాయకులు తదితర నాయకులు , భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

- **గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా గోవిందపూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొల్ల కృష్ణవేణి గోవిందు**

**మోమిన్ పేట డిసెంబర్ 12 ( జనం సాక్షి) :** మోమిన్ పేట మండలంలోని గోవిందపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గోవిందా పూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొల్ల కృష్ణవేణి గోవింద్ పేర్కొన్నారు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొల్ల కృష్ణవేణి గోవింద్ మాట్లాడుతూ గోవిందా పూర్ గ్రామంలో అండర్ డ్రైనేజీ త్రాగునీటి వసతి విద్యుత్ దీపాలు గ్రామంలో సిసి కెమెరాలు సిసి రోడ్లు పాఠశాల మౌలిక వసతులు కల్పనకై తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల అధికారుల అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వృద్ధులు వృద్ధాప్య వితంతు పెన్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆమె సూచించారు తనతో పాటు పోటీలో ఉన్న 8 మంది వార్డు సభ్యులను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను వేడుకున్నారు



## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### చౌదర్ పల్లి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కేశమోని రాజు

**యాచారం, డిసెంబర్ 12(జనం సాక్షి) :** చౌదర్ పల్లి గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశమోని రాజు అన్నారు. గ్రామ ప్రజలంతా తనను ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, యువతకు ప్లే గ్రౌండ్ వంటి అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారు. గ్రామం లో కోతుల బెడద లేకుండా చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలంతా ఆలోచించి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు పై వేసి గెలిపించాలని విన్నవించారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా కృషి చేస్తానని అన్నారు.



## నందివనపర్తి ప్రజల ఆశీర్వాదం నాకు కావాలి

### సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్

**యాచారం, డిసెంబర్ 12(జనం సాక్షి) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తెలగమల్ల రవీందర్ గ్రామ ప్రజలను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించమని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని,త్రాగునీరు సమస్య పరిష్కారం, డ్రైనేజీ పరిశుభ్రత,నిరంతర కరెంట్ సరఫరా, చెత్త సేకరణలో క్రమబద్ధత,గ్రామంలో రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం,పంచాయతీ కార్యాలయంలో సర్టిఫికెట్లు ఆలస్యం లేకుండా సత్వరం అందించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయడం, పాలనలో 100%శాతం పారదర్శకత పాటించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు.పార్టీకి అతీతంగా అందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధే ఏకైక ధ్యేయంగా పనిచేస్తానని,గ్రామ ప్రజలందరూ నా ప్రాణం నేను మీ సేవకు సిద్ధంగా ఉన్నాను,నన్ను గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వండి అని ఓటర్ల ను కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

బీఆర్ఎస్,ఒక స్థానాన్ని ఇండిపెండెంట్ అభ్యర్థి కైవసం చేసుకున్నారు.

**బొంరాస్ పేట మండలంలో కొత్త సర్పంచులు వీళ్లే**

పాలబాయితాండ- సరోజినీ బాయి( కాంగ్రెస్ ఏకగ్రీవం),కట్టుకాలువతాండ- కిషన్ నాయక్ (కాంగ్రెస్ ఏకగ్రీవం),జానకంపల్లి- వెంకటయ్య (కాంగ్రెస్ ఏకగ్రీవం), నాగిరెడ్డిపల్లి- నందిగామ అనిత (కాంగ్రెస్ ఏకగ్రీవం),సాలిండాపూర్ రుక్కీ బాయి( కాంగ్రెస్ ఏకగ్రీవం), టేకులగడ్డ తండా- లక్ష్మీబాయి (కాంగ్రెస్ ఏకగ్రీవం), మదనపల్లితండా- శంకర్ నాయక్( కాంగ్రెస్ ఏకగ్రీవం),గట్టేగానితాండ- హీరిబాయి (కాంగ్రెస్),కాకర్లగండితాండ-బాల్య నాయక్ (కాంగ్రెస్),మేడిచెట్టుతండా-రవి నాయక్ (కాంగ్రెస్),లోతుకుంటతండా- శాంతిబాయి( కాంగ్రెస్),బాపల్లితండా- రాథోడ్ కోమల్ (కాంగ్రెస్),తుంకిమెట్ల-ఎర్ర ఎల్లమ్మ (కాంగ్రెస్), ఏర్పుమళ్ల- కోడిముక్కు బందెయ్య (కాంగ్రెస్),నాందార్ పూర్- డావుల లక్ష్మీ (కాంగ్రెస్), కొత్తూరు- సూర్యకళ (కాంగ్రెస్),మదనపల్లి -బొగ్గుల రాజేశ్వరి (కాంగ్రెస్),రేగడిమైలారం- చిట్టెమ్మ (కాంగ్రెస్),బాపన్ చెరువుతండా- రాథోడ్ లలిత (కాంగ్రెస్),ఎన్కేపల్లి- బోయిని బాలరాజు (కాంగ్రెస్),చౌదర్పల్లి- కల్పనరెడ్డి( కాంగ్రెస్),లింగన్ పల్లి- నాగమణి (కాంగ్రెస్), వడిచర్ల-గోపాల్ రెడ్డి (కాంగ్రెస్),మెట్లకుంట- బి.ఉమాదేవి( కాంగ్రెస్),బుర్రితండా- కేతావత్ రేణుక( కాంగ్రెస్),మూడుమామిళ్ల తాండ- చౌహన్ సువాలిబాయి( కాంగ్రెస్), వైఎనిమిది తాండ- సోమ్లా నాయక్( కాంగ్రెస్), బొంరాస్ పేట- వీరేశలింగం( కాంగ్రెస్),ఎనిమిదితాండ- రాథోడ్ చాప్లిబాయి( కాంగ్రెస్), కుభ్యానాయక్ తాండ -మూడవ అనూష (ఇండిపెండెంట్), బురాన్ పూర్- సుదర్శన్ రెడ్డి(బిఆర్ఎస్),సూర్యనాయక్ తండ- హిర్యా నాయక్(బీఆర్ఎస్), బొట్లవని తాండ- బాలు నాయక్(బీఆర్ఎస్), దుప్చర్ల- మల్లారెడ్డి (బిఆర్ఎస్), మహంతిపూర్- తిరుపతి విజయలక్ష్మి(బిఆర్ఎస్) గెలుపొందారు.ဝ

## నేను నాయకుడను కాను మీ సేవకుడను..!!

### ఒక్కసారి అవకాశం ఇవ్వండి..!!



**నవాబుపేట, డిసెంబర్ 12(జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు అండగా అండగా ఉంటుందిఉంటుంది గ్రామంలోని సమస్యలు తీర్చడానికి మీ ముందుకు వస్తున్న అంటున్న ఎత్రాజూపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీనపల్లి శివప్రసాద్ ఇంటింటి ప్రచారంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ పాల్గోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమ్ముడు శివప్రసాద్ ఉద్యమ కారుడు విద్యావేత ఇలాంటి చదువుకున్న యువ నాయకుడు మీరు తప్పకుండా గెలిపించుకోవాలి మీ గ్రామంలో సీసీ రోడ్స్, అండర్ డ్రైనేజీ,నీటి కొరత ఇందిరమ్మ ఇల్లు పెంచిన్లు విద్యా వైద్యం యువతి యువకులకు ప్రోత్సహము కావున తమ్ముని 14వ తేదిన కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించు కోవాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ అన్నగారు మండల కాంగ్రెస్ పార్టీ అధీనంతో పాల్గొన్నాడు.

## సుభాన్ పూర్ గ్రామ సమగ్ర అభివృద్దే నా లక్ష్యం

### సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్



**మహేశ్వరం, డిసెంబర్ 12 (జనంసాక్షి):** సుభాన్ పూర్ గ్రామ సమగ్ర అభివృద్దే తన లక్ష్యమాన్ని సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ అన్నారు.శుక్రవారం సుభాన్ పూర్ గ్రామంలో యువకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కావాలి రాఘవేందర్ మాట్లాడుతూ...సుభాన్ పూర్ గ్రామ ఓటర్లందరూ యువ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. ఒక్కసారి యువ నాయకుడు రాఘవేందర్‌కు అవకాశం ఇయ్యాలన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో గ్రామాల అభివృద్ధి నోచుకోలేదన్నారు.గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏనాడు కూడా కృషి చేయలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.సుభాన్ పూర్ గ్రామ ప్రజలందరూ ఒక్కసారి బీజేపీ సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే, రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

**ఉప్పల్ డిసెంబర్ 12 (జనం సాక్షి):** ఉప్పల్ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే ,కు అదేవిదంగా పరమేశ్వర్ రెడ్డి కీ అర్చకులు ,దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం లో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.